Regd No R. 18

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 25-8-72

నెల్లూరు ఐరన్

సిండికేటు

సంతపేట – నెల్లూరు

మావద్ద ఇనుములు, అన్నిరక ములు హోల్ సేలు వెలకు లభించును. మద్రాసు విజయ వాడ పోనుఅవసరంలేదు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 34

25-8-72 శుక్రవారంనుండి

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

WHERE THE BULLETS

Fly

వేర్ ది బుల్లెట్స్ ఫ్లై

గూఢచారి చిత్రం - కలర్

# కాంగ్రెస్ సభ్యత్వం

## గ్రూపులేని పి. వి. ఏమిచేస్తాడు?

(మా హైదరాబాదు విలేఖరి)

రాష్ట్రాలలో గల అన్ని కాంగ్రెసు మంత్రివర్గాలు వ్యధాని ఇందిరాగాంధీవే. ఎందుకంటే ఆమె పేరు బలంతో ఆ మంత్రి వర్గాలన్నీ పదవుల్లోకి వచ్చాయి. అందు కని ఆమె కార్యక్రమాలను అమలు చేయడం వారి ప్రధాన బాధ్యతగా పరిగ ణించాలి. బెంగళూరులో మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ అంతరం గికుడయిన పార్లమెంటు సభ్యుడు శ్రీ యశోపాల్ కపూర్ చేసిన యీ ప్రకటన మరీ కరకుగావున్నా అన్నివిధాలా నిజం.



నరే కపూరు మాటల్లో యధార్థాన్ని రుజువు చేస్తాయి

ఈనాడు కాంగ్రెసు సంస్థ శిరమరుగున వుంది. చాలా రాష్ట్రాల్లోనూ, కేంద్రం లోనూ పనిచేస్తున్నది ఇందిరా గాంధీ వ్యక్తిత్వమే. 'మాదేముందయ్యా, ఆమె వుండమంటే వుంటాం, పొమ్మంటే పోతాం' అని మన ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నర సింహారావుగారు తరుచు చేస్తుండే ఉద్ఘాట

కాని యీ విధేయతే ఇంకొకనాడు తనకాళ్ళకు అడ్డు తగవచ్చునని ఆలోచన పి. వి. కి కలిగితే మంచిది. జనరల్ ఎన్ని కలయి ఆరు మాసాలయింది. కొత్తమంత్రి వర్గాలు వచ్చాయి. కాని ఇంతవరకూ వీ రాష్ట్రప్రభుత్వమూ స్వతంత్రించి ప్రధాని పాలసీలకు తాముగా రూపకల్పన చేయడం లేదు. అధిష్ఠానవర్గానికి ఈ విషయంలో అసంతృప్తి కలుగుతోంది హైకమాండు, ప్రధాని మేరకు సూచనలు చేస్తుంటే అంతవరకే పోతున్నాయి. అంటే రాష్ట్రాల మంత్రులకు ఆర్థిక, సాంఘిక రంగాల్లో తీసుకురావల్సిన మార్పులగూర్చి ఆలోచ నలే లేవా? లేకపోగా నేడు ప్రచారం చేసు కుంటున్న ప్రగతిశీల భావాలు వారికి తీర్థం కావడంలేదా?

ఏది ఏమయినా రాష్ట్ర మంత్రివర్గాల పనుల తీరుతెన్నుల అధిష్ఠానవర్గానికి సం తృప్తి కలిగించలేదు. రాజకీయ నాయ కత్వం ఏ కొద్దిమంది చేతుల్లోనో వుండ కూడదనే వుద్దేశం ముఖ్యమంత్రుల నియా మకంలో కనపడిందికదా? కాని నిజానికి వారంతా వత్తి బుద్ధిగలవాళ్లుగా తయా రయారు. పెత్తందార్ల చేతుల్లోంచి అధికార మయితే తీసుకొనివచ్చి వారిచేతిలో ప్రధాని పెట్టినా వారు శక్తిని వుంచుకో లేక పోయారు; ప్రధానిచేసిన ముఖ్యమంత్రులు గానే మిగిలిపోయారు.

అందుకనే యీనాడు మళ్ళీ అన్ని రాష్ట్రాలలోనూ ఇదివరకంటె హెచ్చు సంఖ్యల్లో కొత్తగ్రూపులు అవిర్భవిస్తు న్నాయి. ఏ ముఖ్యమంత్రి తనబలంపై ప్రభుత్వం సాగించలేకపోతున్నాడు.

ప్రధాని ఇందిరాగాంధి భావాలను కున్నది ఇదికాదు. బెంగాల్లో సిద్ధార్థ శంకరరేను ముఖ్యమంత్రిచేసినా, మధ్య ప్రదేశ్ లో పి. సి. సేఠిని చేసినా, ఆంధ్ర ప్రదేశ్ లో పి. వి. ని ముఖ్యమంత్రిగా గద్దె కట్టించినా ఆమె కావాలనుకున్నది పాత పెత్తందార్ల చేతులనుండి రాజకీయ అధి కారం పూర్తిగా పెకల్చివేయవలెనని, కొత్తనాయ కత్వాన్ని సృష్టించాలని.

ముఖ్యమంత్రి కావడంతోనే "నాకు గ్రూపులులేవు" అని పి. వి. ప్రకటిం చాడు. అంతా హర్షించారు; కరతాళ ధ్వనులు చేశారు. ఎన్నికలు అయ్యాయి; మళ్ళీ అదేప్రకటనచేస్తే "అలాగా" అను కున్నారు. అనంతపురంలో మాట్లాడుతూ తాను పెద్ద "ధన్య" చేత ముఖ్యమంత్రి నయానని ప్రకటించాడు. పదేపదే ఒక రాజకీయవాది అదే చెప్తూంటే స్ఫురించే అర్థం "నాకేబలంలేదు; నేను ఇందిరా గాంధి సృష్టిమాత్రమే" అని.

ఇంతవరకూ యీవైఖరి ఢిల్లీ వర్గాలలో ఒక సుముఖ వాతావరణం కల్పించింది; అంతేకాని పి. వి. కార్యశూరత్వం, రాజ కీయ దక్షత నిరూపించలేదు. ఆయితే మిగతా రాష్ట్రాలలో అక్కడి పరిస్థితులు చేయిమీరేట్లు కనపడలేదు. కాని పి. వి. ఒంటరవుతున్నట్లు మాత్రం వారికి నిదర్శనం లేదు.

బ్రహ్మానందరెడ్డి రాజీనామా కారణంగా ఏర్పడిన రాజకీయ వాయుగుండం రాష్ట్రాన్ని ఇంకా దాటిపోలేదు. పి. నిము

—తరువాయి 6 వ పేజీలో

# 'సిస్మాలజీ'లో డాక్టరేట్ పొందిన తొలి భారతీయ యువకుడు నెల్లూరీయుడు!

ఒక యువకుడు నెల్లూరుజిల్లా చరిత్రకు బంగారు బాటవేయడం వేయించాడు. మనదేశ విజ్ఞానశాస్త్ర రంగంలో ఒక విభాగానికి ఆద్యుడయ్యాడు. ఒక అధ్యాయానికి ప్రారం భకుడయ్యాడు. దేశంలో యింతవరకూ ఎవరూ సాధించలేనిదాన్ని సాధించాడు మన జిల్లాకేగాదు, ఆంధ్రదేశానికి తెలుగు వారందరికీ గర్వకారకుడయ్యాడు.

ఆ యువకుడి పేరు – శ్రీ పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి అల్లూరీయుడు, ప్రస్తుతం హైదరాబాదు వాస్తవ్యులు అయిన శ్రీ పర్వతరెడ్డి చెంచురామరెడ్డి శ్రీమతి శ్రీదేవమ్మ (ఆవిడ – 1952 ఎన్నికల్లో కోవూరు స్థానానికి పోటీచేసినామె) గార్ల పెద్దకుమారుడు.



డాక్టరు పర్వతరెడ్డి

రామచంద్రారెడ్డి

అతడు సాధించింది– భూకంపనశాస్త్రం (Seismology)లో డాక్టరేట్. భూగర్భ శాస్త్రంలో ఒక ముఖ్యవిభాగమైన యీ సిస్మాలజీలో డాక్టరేటు సాధించిన మొట్ట మొదటి భారతీయుడు మన రామచంద్రా రెడ్డి. హైదరాబాద్ నేషనల్ జియోఫిజికల్ రిసర్చి ఇన్స్టిట్యూట్ లో సీనియర్ సైంటి ఫిక్ ఆఫీసరుగావుంటూ రామచంద్రారెడ్డి

—తరువాయి 7 వ పేజీలో

మీకు నచ్చిన అన్నిరకాలు

పట్టుచీరెలు, నేతచీరలు, (6, 7, 8 & 9 Yds) వాయిలు చీరలు, నైలెక్సు చీరలు, 644 నైలెక్సు ప్రింటుచీరలు అన్ని మిల్లురకాలు- బాంబే డైయింగు- మఫత్ లాల్- డి. సి. యం.- అంబికా- ఖటావ్- కాలికో చీరెలు.

STOCKISTS FOR

GWALIOR Suiting - Shirtings

మిల్లువారు నిర్ణయించిన ప్రైజులిస్టు ధరలకే

అన్ని పోరూముల రకాలు

ఒక్కేప్రదేశంతో దొరకు ఏకైక విక్రయసంస్థ

రాయవరపు

శంకరయ్య & సన్సు

Phone - 138

ట్రంకురోడ్డు - నెల్లూరు.

తక్కువలాభం– యెక్కువవ్యాపారం– మా ఆశయం

నమ్మకమైన ఒకేధరకు విక్రయించుటే మా ధ్యేయం

Please Visit

DWARAKA, MAFATLAL GROUP of MILLS

Next to CHANDRABHAVAN

ఖాదీ స్వర్ణోత్సవ సందర్భమున

భారత స్వాతంత్ర్య రజతోత్సవ సందర్భమున,

ప్రకాశం పంతులుగారి

శతజయంతి సందర్భమున

మా గ్రామ నవనిర్మాణసంఘము,

నెల్లూరు

(ఖాదీ & గ్రామోద్యోగ కమీషన్వారిచే

ధృవపత్రము పొందబడినది.)

ఖాదీ గ్రామోద్యోగ

ఎంపోరియం

(కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎదురుగా)

12-8-72 తేదీన ప్రారంభించినాము

మావద్ద పొందూరు, సన్న ఖాదీవస్త్రం, చలువ ఖాదీవస్త్ర ములు, కోటింగులు, రెడిమేడ్ దుస్తులు, ధర్మవరం, మరియూ బెంగాలీ పట్టుచీరలు, షర్టింగులు, నిర్మల్ పెయింటింగ్సు గంధపు చెక్కతో తయారైన చేతివస్తువులు, తేనె, సబ్బులు మొదలైన గ్రామో ద్యోగ వస్తువులు సరసమైన ధరలకు విక్రయించబడును. కాన ఖాదీ అభిమానులందరూ విరివిగా కొనుగోలుచేసి నేత, వడుకు చేతివనివా రలకు భృతి కల్పించగోరుచున్నాము. —కార్యదర్శి.

# ఇక సిమ్లా అగ్రిమెంటుపై గొడవ అనవసరం!

## కృపలానీ ఇప్పుడేమీ అడగడు; అడగవలసిన అవసరంలేదు!

అదీమాట. ఈమాటే ఇంతకుముందు ఆ వాదా వెల్లడిస్తుంటే, ఆచార్య కృపలానీ వాల శ్రమ తగ్గిపోయేది. ఇంతకూ ఏమిటామాట? వినండి: "మన పొరుగు దేశంమాటను విశ్వసించరాదని హితబోధ చేస్తున్నారు. వారికి నేనదే చెప్పదలచుకున్నాను. గర్వితంగా వుంటుంది. పొరుగు దేశమిచ్చిన మాటపై ఆధారపడి నేను వ్యవహరించడంలేదు. నా ప్రజామీదనే ఆధారపడి వ్యవహరిస్తున్నాను. మన ఆదర్శాలలో, సిద్ధాంతాలలో, పద్ధతులలో నాకు పూర్తి విశ్వాసం వున్నది. ఇంకెవరి మాటమీదనో విశ్వసించి మనం జీవించలేము. మన బలంమీదనే మనం జీవిస్తాము."

పై వచనం అటల్‌బిహారీ వాజపాయ్, బలరాజ్ మధోక్, హంసరాజ్ గుప్త, రాయ్ మహావీర్ లేక వారి గురువర్యులైన గోల్వాల్కర్ గారిదిగాదు. మన ప్రధాని ఇందిరా గాంధి అక్షరాలా అన్నమాటలే అవి.

ఇక సిమ్లా అగ్రిమెంట్‌పై గొడవ అనవసరం.

కాని ఈ వాక్యావళి వ్యంగ్యపూర్వం, అమితంగా ధ్వనించిన మానవతో ప్రధాని మంత్రికి ఆచార్య కృపలానీ సూటిగా కొన్ని ప్రశ్నలడిగినాడు. ఇక ఇప్పుడేమీ అడగడు—అడగవలసిన పనిలేదు.

ఇంతకూ కృపలానీ సూక్ష్మప్రశ్నలేమిటి?

ఒకటి, నీవు చేసిన పనిని ఆక్షేపిస్తే, 'రాజకీయపు కీడు' అవుతుందా? పాలించే పక్షం చేసేపనులను విమర్శించే ప్రజల ముందు వుంది, అవసరమైతే పాలకులను మార్చుకునే అవకాశాన్ని కల్పించడమేగదా ప్రతిపక్ష నీతి? అది 'రాజకీయోల్లాసం' అవుతుందా?

రెండు, యుద్ధం ఈసారి పాక్ భూస్థలంపై జరుగుతుంది, గెల్చిన భాగాలను తిరిగి ఇచ్చేదిలేదు—అని నాయకులు చెప్పలేదా? ఆ మాటను పాటించరా రా ఒప్పందంలో?

మూడు, బాంగ్లాదేశ్‌తో సంప్రదించి అక్కడ యుద్ధ నేరస్థులుగా విచారించే వారిని మినహాయించి మిగిలిన యుద్ధఖైదీలను విడిపించవచ్చును. భుట్టో యీ విధంగా చేయవలసిందని మనలను కోరవలసివుంటుంది. ఆ విధంగా కోరితే బాంగ్లాదేశ్ ప్రతిపత్యాన్ని పాకిస్తాను గుర్తించినట్టయ్యేది.

నాలుగు, కాశ్మీర్ రంగాన కొత్తగా ఆయిందిన భాగాలను విడిచేది లేదన్నారు. దానికి ఎదటివారు అంగీకరిస్తేనే ఒప్పందం అన్నారు. కాని ఈ గొడవ అలాగేవుండి అగ్రిమెంట్ కుదిరింది. దానిని ఆయుధంగా భుట్టో వినియోగిస్తాడు.

అయిదు, భుట్టో తన దేశంలో నిరంకుశగల్గిన శక్తులను తృప్తిపరచడానికి మాట్లాడే మాటలను మనం లెక్కచేయరాదని అంటున్నారు. అనగా అటువంటి శక్తుల వలనకుండి పాకిస్తాన్‌లో వున్నదని తేలింది. వారిని తృప్తిపరచవలసిన నాయకుడు సామ్యమార్గానికి వస్తాడా?

ఆరు, బాంగ్లాదేశ్ సాయి టిక్కాఖాన్ భుట్టోచేత కొత్తగా మిలిటరీ అధిపతిగా నియమింపబడినాడు. దీని భావమేమి తిరుమలేశ?

ఏడు, మనం ఆక్రమించి వదలిన ప్రదేశాలలో హిందువులు ముస్లిముల చేతుల్లో హింసపడకుండా వుంటారా? పాకిముస్లిములనే నిర్దాక్షిణ్యంగా నరికివేసినవారు ఇతరులను కనికరిస్తారా?

ఎనిమిది, రాజాజీ సిమ్లా అగ్రిమెంటును ఆక్షేపించేవారిని మందలించడంలో అర్థం? మొదట ఆయన అగ్రిమెంటుపై ఉత్సాహం ప్రదర్శించలేదు. అప్పుడంటారు 'మనశక్తిని వుంచుకోడానికి, బలాన్ని సంపాదించడానికి మనకు సమయం కావలెను'. ఎదటివారికి మనకంటె ఎక్కువ అవసరం కదా! మనమే ఎందుకు ఈ ఆందోళన చెందవలెను?

> **వారం...వారం**
> ...లోకసంచారి...

తొమ్మిది, చైనా, అమెరికా, రష్యా రాజ్యాలిచ్చిన ఆయుధాలతో పోరి పాక్ వారు పరాజయం పొందినారు. వస్తుందేదైనా చైనా వారు కోలుకుని మనమీదకు రావడం కష్టం. ఈ సమయమంతా మనకున్నది గదా?

—తరువాత 11వ పేజీలో

## 40 ఏళ్లనాటి జమీన్‌రైతు


ఇరవై ఐదేళ్ళ క్రితం దేశానికి వెలుగునిచ్చి, అప్పటిదాక చీకట్లో కుములుతున్న స్వాతంత్ర్య సమరయోధులు ఈ రథిలో తవాం పుణ్యమా అని బయటికొచ్చారు. ఇన్నేళ్ళలో మన ఘనత వహించిన ప్రభుత్వం వారి ముక్కు మొహం ఏనాడూ చూడలేకపోయినా, తమ త్యాగఫలితం అనుభవించేందుకు—జీవించివుండికూడా - వారు కించిత్తయినా నోచుకోలేక పోయినా, యిప్పుడుమాత్రం ఆ వృద్ధులను వేదికలెక్కించి పూలమాలలువేసి, అద్దరు శాలువాలు కప్పి, తామ్రపత్రాలు సమర్పించి పంపారు. నెల్లూరు స్వాతంత్ర్యయోధుల్లో ఎన్నదగినవారు శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్య, శ్రీ వేమూరు లక్ష్మయ్య. ఐనా వీరికి తామ్రపత్రాలు లభించలేదు. లక్ష్మయ్యగారు ఆగస్టు 15 తేదీ తర్వాత లో వొక పెద్ద నాయకుణ్ణి 'అయ్యా నేను కాంగ్రెసువాణ్ణని, జైలుకు వెళ్ళివచ్చానని ఒక సర్టిఫికేటు పారెయ్యండి నేనుకూడా స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నానయ్యా అని చెప్పుకుంటుంటే ఈ కాలంవాళ్ళకు బొత్తుగా నమ్మకం కుదురుతున్నట్టులేదు' అంటుండినారు. అందుకే 40 ఏళ్ళనాటి 'జమీన్‌రైతు'లో ఈ యిద్దరు వీరులకు సంబంధించిన ఒక చిన్న ప్రకటన చదవండి. అది 11-6-1930 'జమీందారీ రైతు'లో వచ్చింది. 'నెల్లూరుజిల్లా సత్యాగ్రహ దళాధిపతి, మండల సర్వాధికారి' అన్న హోదాతో శ్రీ వేమూరు లక్ష్మయ్య చేసిన ప్రకటన యిది—


'నెల్లూరుజిల్లా యందలి సత్యాగ్రహదళమునకు డిక్టేటరుగా యుండిన శ్రీయుత ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు తాము జైలునకుపోవు సందర్భమున తమ సర్వాధికారమును నాకొసగినారు. నేనిప్పుడు కారాగృహమునకు పోవుచున్నానుగాన నా స్థానమున శ్రీయుత నూకలపాటి లక్ష్మిరెడ్డిగారిని నెల్లూరుజిల్లా సత్యాగ్రహ దళమునకు డిక్టేటరుగా నియమించియున్నాను.'

అంతటివారిప్పుడు సర్టిఫికేట్లు కొనం తంటాలు పడాల్సివస్తున్నది!

—


గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు భూమిలో పోషక పదార్థములను చేర్చటం మాత్రమే కాదు, వివిధ పైరులకు కావలసిన సంపూర్ణ పోషణ నిస్తాయి. అదే గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువుల ప్రత్యేకత!





చాలా రకాల ఎరువులు వాడితే

నత్రజని మురుగు నీటి ద్వారాను, వాయు రూపంలోను వృధా అయిపోతుంది. భాస్వరామ్లం రసాయనిక మార్పుచెంది పైరుకు అనుకూలంగా అందదు.

గ్రోమోర్ వాడి తేడా చూడండి

అమోనియా రూపంలో అందే నత్రజని భూమిలో నిలిచి పైరు పెరిగినంత కాలం వృధా చెందక లభిస్తుంది. భాస్వరామ్లం నీటిలో కరిగి పైరుకు చాలా అనుకూలంగా అందుతుంది.


గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు మీ డబ్బుకు మహత్తర మైన విలువను అంద జేస్తాయి!



చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం— గ్రోమోర్

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులు మీకు దగ్గరలోవున్న ప్యారీ వారి ఎరువుల డిస్ట్రిబ్యూటర్ల వద్ద కొనండి.



మా ప్రత్యేక కార్యక్రమం ప్రతి శుక్రవారం రాత్రి 7.45 గంటలకు వివిధ భారతి నుండి వినండి!

